క్లుప్తంగా

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రికి వినతి



వినతిపత్రం ఇస్తున్న బీజేపీ నాయకులు

కథలాపూర్: మండలంలోని సిరికొండ గ్రామానికి చెందిన మున్నూరు కాపు సంఘం సభ్యులు మంగళవారం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్‌ను కలిసి వినతిపత్రం ఇచ్చారు. కులసంఘం భవనం వద్ద అదనపు గదుల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. దీనికి సానుకూలంగా స్పందించారని సంఘం సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షుడు మల్యాల మారుతి, వెంకటేశ్వర్‌రావు, బద్రి సత్యం, ప్రతాప్, అనిల్, మురళి పాల్గొన్నారు.

మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి



డీటీ ప్రసాద్‌కు విన్నవిస్తున్న రైతులు

ఇబ్రహీంపట్నం: ప్రభుత్వం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని డిప్యూటి తహసీల్దార్ ప్రసాద్‌కు రైతులు విన్నవించారు. రైతులు పండించిన మొక్కజొన్న పంట చేతికంది అమ్ముకునే దశలోకి వచ్చాయని కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడంతో దళారులు ప్రభుత్వ మద్దతు ధర క్వింటాలుకు రూ.2400 ఉండగా దళారులు క్వింటాలుకు రూ.1900 లకు కొనుగోలు చేస్తున్నారని దీంతో రైతులకు నష్టం జరుగుతుందని వెంటనే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి రైతులను ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో రైతు ఐక్యవేదిక మండల అధ్యక్షుడు నల్ల రమేశ్ రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ బద్దం గోపి, మండల మాజీ కో ఆప్షన్ సభ్యుడు ఎలేటి చిన్నారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

చెక్‌పోస్ట్ వద్ద పకడ్బందీగా తనిఖీ



చెక్‌పోస్ట్ వద్ద తనిఖీ చేస్తున్న పోలీసులు

మెట్‌పల్లి రూరల్: స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ నేపథ్యంలో చెక్‌పోస్ట్ వద్ద పకడ్బందీగా తనిఖీలు చేపడుతున్నట్లు ఇబ్రహీంపట్నం ఎస్సై అనిల్ అన్నారు. జిల్లా సరిహద్దు శివారులోని మెట్‌పల్లి మండలం బండలింగాపూర్ గండి హనుమాన్ ఆలయ సమీపంలో చెక్‌పోస్ట్ వద్ద మంగళవారం వాహనాల తనిఖీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక నుంచి ఎన్నికలు పూర్తయ్యే వరకు చెక్‌పోస్ట్ వద్ద నిత్యం వాహనాల తనిఖీలు జరుగుతాయని తెలిపారు. ఎలాంటి ఆధారాలు లేకుండా పెద్ద మొత్తంలో నగదు,మద్యం తరలించరాదని నిబంధనలు పాటించకుంటే సీజ్ చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

నర్సింహులపల్లెలో ముగిసిన క్రికెట్ పోటీలు

సారంగాపూర్: బీర్‌పూర్ మండలం నర్సింహులపల్లెలో జరుగుతున్న ఎన్‌సీపీ సీజన్ 3 క్రికెట్ పోటీలు మంగళవారం రాత్రి ముగిశాయి. నరసింహులపల్లె క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీలో వరుణ్ డివిలియర్స్ విజేతగా నిలవగా, నైన్‌స్టార్ జట్టు రన్నరప్‌గా నిలిచింది. విజేతలకు నిర్వాహకులు బహుమతులను అందజేశారు.

హనుమాన్ ఆలయ నిర్మాణానికి విరాళం

పెగడపల్లి: మండల కేంద్రంలోని పాతబస్తీ హనుమాన్ ఆలయ పునర్నిర్మాణం కోసం గ్రామానికి చెందిన బోయినపల్లి శాంతపురావు-సరిత దంపతులు రూ. 2.25 లక్షలు విరాళం అందజేశారు. ఈ మేరకు ఆలయ కమిటీకి విరాళం అందజేసినట్లు చైర్మన్ ఒరుగల శ్రీనివాస్ మంగళవారం తెలిపారు.

విద్యుదాఘాతంతో మేక మృతి

రాయికల్: మండలంలోని మైతాపూర్‌లో గంగుల మల్లయ్యకు చెందిన మేక మంగళవారం విద్యుత్‌ఘాతంతో మృతిచెందింది. సుమారు రూ.20 వేలు ఉంటుందని బాధిత రైతు ఆవేదన వ్యక్తం చేశారు.



జగిత్యాల రూరల్: పొరండ్లలో హోమంలో దంపతులు



సారంగాపూర్‌లో అమ్మవారికి అభిషేకాలు చేస్తున్న స్వాములు




రాయికల్: హోమం చేస్తున్న గ్రామస్తులు



జగిత్యాల: దుర్గమాతకు పూజలు చేస్తున్న ఎమ్మెల్యే

ప్రత్యేక పూజలు.. అన్నదానాలు

జగిత్యాల/జగిత్యాలరూరల్/కోరుట్ల/కోరుట్ల రూరల్/రాయికల్/ఇబ్రహీంపట్నం/పెగడపల్లి/ సారంగాపూర్/మల్యాల/గొల్లపల్లి/ కొడిమ్యాల: దేవి శరన్నరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. జిల్లా వ్యాప్తంగా ప్రతిష్ఠించిన దుర్గామాతా విగ్రహాల వద్ద భక్తులు ప్రత్యేక పూజలు, హోమాలు, అన్నదానాలు చేశారు. అమ్మవారు పలు చోట్ల వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమిచ్చారు. వివిధ పార్టీల నాయకులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.



సారంగాపూర్‌లో గాజుల అలంకరణ



కొండగట్టులో దుర్గావతారంలో..



కొజన్‌కొత్తూర్‌లో దుర్గాదేవి మండపం వద్ద పూజలో పాల్గొన్న మహిళలు



కొల్వాయిలో అమ్మవారికి పూజలు చేస్తున్న భవానీ స్వాములు



దుర్గాదేవికి పూజలు చేస్తున్న జీవన్‌రెడ్డి



కోరుట్లలో విద్యాసాగర్‌రావును సన్మానిస్తున్న నాయకులు



పెగడపల్లి: బతికపల్లిలో దుర్గాదేవి వద్ద హోమంలో పాల్గొన్న భక్తులు

స్థానిక సంస్థల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



మాట్లాడుతున్న జువ్వాడి కృష్ణారావు

మల్లాపూర్: స్థానిక సంస్థలు, గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు జువ్వాడి కృష్ణారావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ మండల కార్యకర్తల సమావేశంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఎలాల జలపతిరెడ్డితో కలిసి ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత పాలనలో పేదలకు మేలు చేకూర్చడమే లక్ష్యంగా సంక్షేమ పథకాలు అమలు చేశారని, అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వ పాలన పట్ల సంతృప్తిగా ఉన్నారన్నారు. కార్యక్రమాల్లో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఎలాల జలపతిరెడ్డి, మాజీ ఎంపీపీ నల్ల రాజన్న, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పూండ్ర శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ అంతడపుల పుష్పలతనర్సయ్య, వైస్ చైర్మన్ ఇట్టెడి నారాయణరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

ఆర్‌ఎస్‌ఎస్ వందేళ్ల వేడుకలు



ర్యాలీలో పాల్గొన్న స్వయం సేవకులు

మేడిపల్లి: ఆర్‌ఎస్‌ఎస్ ప్రారంభమై వందేళ్లు పూర్తిచేసుకుంటున్న సందర్భంగా మండలంలోని పోరుమల్లలో 170 మంది స్వయం సేవకులు గనవేష్‌లు ధరించి పదసంచాలన్ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య వక్తగా వచ్చేసిన తెలంగాణ ప్రాంత సహ వ్యవస్థ ప్రముఖులు గంటా తిరుమల్ మాట్లాడుతూ దసరా పండుగ, ప్రాశస్త్య సంఘటితమైన శక్తి ఉపాసన అన్నారు.గ్రామంలో అన్ని ప్రధాన కూడళ్లలో పదసంచాలన్ నిర్వహించగా, గ్రామస్తులు ఆసక్తిగా తిలకించారు.

దేశభక్తి పెంపొందించడమే ఆర్‌ఎస్‌ఎస్ లక్ష్యం

కథలాపూర్: ప్రజల్లో దేశభక్తి పెంపొందించడమే ఆర్‌ఎస్‌ఎస్ లక్ష్యమని ఆర్‌ఎస్‌ఎస్ ప్రాంత ప్రముఖ్ గంట తిరుమల్, సిరికొండ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం కథలాపూర్ మండలం గంభీర్‌పూర్‌లో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘం శతాబ్ది ఉత్సవాలను నిర్వహించారు. గ్రామంలో ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. అనంతరం సమావేశం నిర్వహించారు. హిందుత్వ పరిరక్షణకు ఆర్‌ఎస్‌ఎస్ చేస్తున్న కార్యక్రమాలకు ప్రజలు అండగా ఉండాలని వక్తలు కోరారు.

పొంచి ఉన్న ప్రమాదం..

- రహదారి పక్కనే వ్యవసాయ బావులు
- అజాగ్రత్తగా ఉంటే ప్రమాదమే..
- పూడ్చివేతపై దృష్టి సారించని అధికారులు



జగ్గాసాగర్ శివారులో రహదారి పక్కన ప్రమాదకరంగా బావి

మెట్‌పల్లిరూరల్: ఈ చిత్రంలో రహదారి పక్కనే కనిపిస్తున్న వ్యవసాయ బావి మెట్‌పల్లి మండలం వెల్లుల శివారులోని దొంగలమర్రి నుంచి జగ్గాసాగర్ వెళ్లే మార్గంలో ఉంటుంది. కేవలం ఈ ఒక్క బావి మాత్రమే కాకుండా మండలంలో రహదారుల పక్కనే చాలా వ్యవసాయ బావులు ఉన్నాయి. వీటిలో పలు ప్రాంతాల్లోని బావులు ప్రమాదకరంగా ఉన్నప్పటికీ వాటిని పూడ్చే విషయంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. దీంతో ఆయా మార్గాల గుండే వెళ్లే వాహనదారులు ఏ మాత్రం అజాగ్రత్తగా వ్యవహరించిన ప్రమాదానికి గురికావాల్సిన పరిస్థితి నెలకొంది. గ్రామాల్లో రహదారుల పక్కన ఉన్న వ్యవసాయ బావులను పూడ్చాలని గత ప్రభుత్వం అప్పట్లో ఆదేశాలు జారీ చేసింది.అయినప్పటికీ అధికారులు బావుల పూడ్చివేత విషయంలో నిర్లక్ష్యం వహించారు. దీనిపై ఎవరికీ చెప్పిన సమస్యకు పరిష్కారం కావడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.

కనిపించని బావులు

రహదారుల పక్కనే ఉన్న వ్యవసాయ బావులతో వివిధ గ్రామాల ప్రజలు,వాహనదారులు భయాందోళన చెందుతున్నారు. ప్రస్తుతం బావుల చుట్టూ పెరిగిన మొక్కలతో ఆ ప్రదేశాల్లో బావులు ఉన్నట్లుగా గుర్తించలేని పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో రాత్రి సమయంలో ఆయా మార్గాల గుండా వచ్చే వాహనదారులు అజాగ్రత్తగా వ్యవహరిస్తే అందులో పడిపోయే అవకాశాలు ఉన్నాయి. పెద్ద ప్రమాదాలు జరగకముందే అధికారులు మేల్కొని ఈ బావులను పూడ్చాలని ప్రజలు,వాహనదారులు కోరుతున్నారు.

ప్రమాదకరంగా ఉన్న నిర్లక్ష్యమే..

రహదారుల పక్కన ఉన్న వ్యవసాయ బావుల పూడ్చివేత విషయంలో ఏళ్ల తరబడిగా నిర్లక్ష్యం జరగుతోంది.కొన్ని ప్రాంతాల్లో ప్రమాదరకంగా ఉన్న బావుల గురించి ఆయా గ్రామాల ప్రజలు పదేపదే ప్రజాప్రతినిధుల,అధికారుల దృష్టికి తీసుకుపోయినప్పటికీ పట్టించుకోవడం లేదనే విమర్శలున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ప్రమాదకర బావులను పూడ్చివేయించాలని కోరుతున్నారు.

గ్రామాల్లో ఎన్నికల కోడ్ అమలు చేయాలి

పెగడపల్లి: స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్‌ను పకడ్బందీగా అమలు చేయాలని ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో ఎన్నికల కోడ్ అమలుపై మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. గ్రామాల్లో అనుమతి లేకుండా సభలు, సమావేశాలు నిర్వహించడం కానీ, కొత్త అభివృద్ధి పనులు చేయడానికి వీలు లేదన్నారు. పార్టీల పరంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేసినట్లయితే వాటిని తొలగించాలన్నారు. గోడలపై రాతలు రాయకుండా చూడాలని, ఇప్పటికే గోడలపై రాతలు ఉన్నట్లయితే వాటిని తుడిచి వేయించాలన్నారు. ప్రముఖుల విగ్రహాలపై ముసుగులు వేయాలని సూచించారు. పంచాయతీ కార్యాయాల్లో ఉన్న ప్రజాప్రతినిధుల పొటోలను తొలగించాలన్నారు. అంతే కాకుండా ఒక వ్యక్తి రూ. 50 వేలు మించి తీసుకెళ్లేందుకు వీలు లేదన్నారు. సమావేశంలో తహసీల్దార్ ఆనంద్‌కుమార్ పాల్గొన్నారు.

డీఎస్పీగా ఉద్యోగం సాధించిన యువతికి ఘన స్వాగతం



ప్రతిభను సన్మానిస్తున్న గ్రామస్తులు

సారంగాపూర్: మండలంలోని అర్పపల్లి గ్రామానికి చెందిన డొంగరి ప్రతిభ గ్రూప్‌- 1 ఫలితాల్లో డీఎస్పీగా ఉద్యోగం సాధించగా, ఆమె మంగళవారం గ్రామానికి వచ్చిన సందర్భంగా గ్రామస్తులు, నాయకులు ఘనస్వాగతం పలికారు. డీఎస్పీగా ఉద్యోగం సాధించి గ్రామానికి చేరుకోగా, ప్రతిభకు గ్రామస్తులు ఘనస్వాగతం పలికి సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు ఎండబెట్ల ప్రసాద్, మండల రామన్న, కొండ ప్రభాకర్, ఎండబెట్ల గాబ్రియల్, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు నిధులు మంజూరు

కథలాపూర్: మండలంలో అభివృద్ధి పనులకు ఉపాధిహామీ పథకం నిధులు రూ. 29.50 లక్షలు మంజూరైనట్లు కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు కాయితి నాగరాజు మంగళవారం తెలిపారు. అంబారిపేటలో అంగన్‌వాడీ కేంద్రం పక్కా భవనం కోసం రూ. 12 లక్షలు, కథలాపూర్‌లో డ్రైనేజీ నిర్మాణాలకు రూ. 17.50 లక్షలు మంజూరయ్యాయని పేర్కొన్నారు.

సన్మానం

గొల్లపల్లి: మండలంలోని లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన గుడ్ల మహేశ్ వ్యవసాయ శాస్త్రంలో పీహెచ్‌డీ చేసి డాక్టరేట్ పొందారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయనను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు గోవిందుల లావణ్య-జలపతి, పాదం వెంకటేశ్, ముదిరాజ్ లయన్ యూత్ అధ్యక్షులు పిట్టల హరీష్, మడిగెల మల్లేష్, గట్టు అరుణ్, మానాల మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సద్దుల బతుకమ్మ



సారంగాపూర్: మండలంలోని రేచపల్లిలో మంగళవారం సద్దుల బతుకమ్మ పండగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బతుకమ్మలను అందంగా పూలతో పేర్చి మహిళలు, యువతులు, చిన్నారులు బతుకమ్మ ఆడి సమీప చెరువులో నిమజ్జనం చేశారు.



కోరుట్లటౌన్: కోరుట్ల పట్టణంలోని జూనియర్ కళాశాల గ్రౌండ్‌లో వర్షం నీరు నిలిచిపోయింది. దోమలు పెరిగాయి. వీధి కుక్కలు ఎక్కువగా తిరుగుతున్నాయి. చెత్త కుప్పలు పెరిగి పోయాయి. ప్రతిరోజు గ్రౌండ్‌లో క్రీడాకారులు, వాకర్స్, పెద్దలు, పిల్లలు ఉదయం. సాయంత్రం నడక, వ్యాయామం, ఆటలు ఆడుకునేందుకు పెద్ద సంఖ్యలో వస్తున్నారు. ఈ క్రమంలో దోమలు కుడుతున్నాయని, వీధి కుక్కలు వెంబడిస్తున్నాయని ఆరోపణలు చేస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు తగు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
జి. రవీందర్‌గౌడ్, మున్సిపల్ కమిషనర్, సెల్ నంబర్: 9849905880

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9705346639, 9440061630, 9705346643

నకిలీ విద్యుత్ వైర్లు విక్రయం

- రూ.1,17,360 విలువ గల నకిలీ విద్యుత్ వైర్ బెండల్స్ సీజ్



నకిలీ విద్యుత్ వైర్లను సీజ్ చేసిన పోలీసులు

మెట్‌పల్లి: ఓ కంపెనీ పేరును తలపించేలా ఉన్న నకిలీ విద్యుత్ వైర్లు విక్రయిస్తున్న ఎలక్ట్రికల్ దుకాణ యాజమానిపై మెట్‌పల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. మెట్‌పల్లి ఎస్సై కిరణ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మార్కెట్‌లో డిమాండ్ కలిగిన ఓ కంపెనీ పేరుతో ఉన్న విద్యుత్ వైర్లు నకిలీవి తెప్పించి విక్రయిస్తున్నారని సదరు కంపెనీ ప్రతినిధి దృష్టికి వచ్చింది. దీంతో ఆ కంపెనీ ప్రతినిధి పట్టణంలోని పలు ఎలక్ట్రికల్ దుకాణాల వద్దకు వెళ్లి ఎలాంటి వైర్లు విక్రయాలు చేస్తున్నారని మంగళవారం పరిశీలించాడు..దీనిలో భాగంగా కీర్తి ఫంక్షన్ హాల్ సమీపంలోని నవదుర్గ ఎలక్ట్రికల్ దుకాణం వద్దకు వెళ్లి తమ కంపెనీ పేరు చెప్పి విద్యుత్ వైర్లను అడిగాడు. దీంతో వారు సరిగ్గా కంపెనీ పేరును తలపించేలా ఉన్న విద్యుత్ వైర్లను ఇచ్చారు. దాన్ని పూర్తిస్థాయిలో పరిశీలన జరిపిన కంపెనీ ప్రతినిధి నకిలీవని గుర్తించి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు అందజేశాడు.ఈ మేరకు రంగంలోకి దిగిన పోలీసులు రూ.1,17,360 విలువ గల 37 నకిలీ విద్యుత్ వైర్ బెండల్స్‌ను స్వాధీనం చేసుకొని,దుకాణ యాజమాని దశరథ్‌సింగ్‌పై కేసు నమోదు చేశారు.

ధర్మపురి వాసికి మెడిసిన్‌లో సీటు

ధర్మపురి: ప్రభుత్వ ఉపాధ్యాయుడి కుమారుడు ప్రభుత్వ పాఠశాల, కళాశాలల్లో చదివి మెడిసన్‌లో సీటు సాధించాడు. జగిత్యాల జిల్లా ధర్మపురి చెందిన బక్కశెట్టి మల్లేశం పార్వతి దంపతుల రెండో కుమారుడు విశాల్. నీట్‌లో మంచి ర్యాంకును సాధించి మంగళవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ సీటును సాధించాడు. విశాల్ పదో తరగతి, ఇంటర్ చదువులు ప్రభుత్వ పాఠశాల, కళాశాలల్లో చదివి పదిలో పది జీపీఏ, ఇంటర్‌లో 956 మార్కులు సాధించాడు. నీట్‌లో అత్యుత్తమ ర్యాంకును సాధించి ప్రభుత్వ మెడికల్ కళాశాలలో సీటు సాధించాడు. ఈ సందర్భంగా విద్యార్థిని పలువురు అభినందించారు.